విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

దేశభక్తిని పెంపొందించేందుకు నామట్టి - నాదేశం

విశాలాంధ్ర- భీమవరం: ప్రజలందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు నా మట్టి - నా దేశం కార్యక్రమాలను చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నా మట్టి - నా దేశం కార్యక్రమాలను వివరించేందుకు



పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరిలో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు నా మట్టి - నా దేశం కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అజాధిక అమృత్ మహోత్సవం పేరిట పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామపంచాయతీలు, మండలాలకు చెందిన యువత, వారి ప్రాంతాల్లోని మట్టిని కలశంలో తీసుకుని ఢిల్లీకి ప్రయాణమై ఈనెల 27, 28 తేదీలలో ఢిల్లీకి చేరుకుని అక్కడ కర్తవ్యపథ్ లో జరిగే ముగింపు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు, యువత నా మట్టి నా దేశం కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం

- జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: నులి పురుగుల నివారణలో భాగంగా చెన్నరంగనిపాలెం పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో గురువారం చిన్నారులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా కలెక్టరు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా

ఒకటి నుండి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు తప్పక వేసుకోవాల న్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలు, కళాశాలు, వివిధ వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, , అపరిశుభ్రత చేతుల ద్వారా ఆహారం తీసుకుంటే లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతారని ఆమె అన్నారు. ఆహారం తీసుకునే సందర్భాల్లో ఖచ్చితంగా విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.అనంతరం నా భూమి-నా దేశం, నేల తల్లికి వందనం - వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులచే జిల్లా కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు.

కొత్త పరిజ్ఞానంతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు

విశాలాంధ్ర - గణపవరం: వరి పండించే రైతులు కొత్త పరిజ్ఞానంతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని, తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని పశ్చిమ గోదావరి జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి జడ్ వెంకటేశ్వరరావు అన్నారు. గణపవరం మండలం అప్పన్నపేట గ్రామంలో డాక్టర్ వైయస్సార్ గుడ్ ఆగ్రో కల్చరల్ ప్రాక్టీసెస్ (పొలంబడి) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆకు ముడత పురుగులు జీవిత చరిత్ర విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం సహాయ వ్యవసాయ సంచాల కులు పి.మురళీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్, ఏపీ సీ ఎన్ ఎఫ్ శ్రీలక్ష్మి, డిఆర్సి వ్యవసాయ అధికారిణి బాలనాగేశ్వరమ్మ ,సర్పంచ్ నక్కా సూరి బంగారయ్య, ఎంపీటీసీ కొల్లి సత్యనారాయణ, ఎస్.సుధాకరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమగ్ర అభివృద్ధి : ఎమ్మెల్యే ఆళ్ల నాని

విశాలాంధ్ర-ఏలూరు : విద్య తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. 107 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమాన్ని స్థానిక 13వ డివిజన్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు.ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తొలుత స్థానిక కూడలిలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,స్థానిక కార్పొరేటర్ నీరుకొండ అన్నపూర్ణ నరేంద్ర, కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలోని లింగపాలెం, ధర్మాజీగూడెం, కె.గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రా లలో రెండేళ్ళ నుండి 19 ఏళ్ళు వయస్సు ఉన్న వారికి నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో, యుక్త వయస్సు ఉన్న బాలబాలికల్లో రక్తహీనత వస్తుందని, దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఈ వయస్సు ఉన్న వారు నులి పురుగుల నివారణ మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నవీన్, కిషోర్‌కుమార్, ప్రీతి, సంధ్యారాణి, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

Roc.No.64431/2023/A1 తేది : 07-08-2023

ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములో గల పత్తేబాద బృందావనం పార్కులో గల షాపును అద్దె ప్రాతిపదిక పై మరియు తంగెళ్ళమూడి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గల షాపు నెం.2 ను అద్దె ప్రాతిపదిక పై బహిరంగవేలము ద్వారా లీజుకు ఇచ్చుటకు గాను **ది. 19-08-2023 తేదిన ఉదయం 11.00 గం.లకు** ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ యందు బహిరంగవేలము నిర్వహించుటకు నోటీసు జారీచేయడమైనది.

అద్దె ప్రాతిపదికపై షాపులను కేటాయించుటకు:

వ.నెం	వివరము	షాపు నెంబర్లు	మొత్తము షాపులు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1.	పత్తేబాద బృందావనం పార్కులో గల షాపు	1	1	నగరపాలక సంస్థ వారు షాపుల వారీగా నిర్ణయించిన సాంవత్సరిక అద్దెపై10 శాతము ధరావత్తుగా చెల్లించ వలయును.	రూ.1,00,000/-
2.	తంగెళ్ళమూడి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గల షాపు నెం.2	2	1		

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకోనగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9849907144,

కమీషనర్,
నగరపాలక సంస్థ ఏలూరు.

సవాళ్లు ప్రతి సవాళ్లు

- ఇక సైకిల్ స్పీడు
- బయటపడకపోతే లాభం ఉండదు
- టీడీపీ శ్రేణుల్లో చర్చగా మారిన చంద్రబాబు సంఘటనలు

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు: జిల్లాలో రాజకీయ పరిస్థితి వేడెక్కుతోంది. వైసీపీ తన ప్రణాళికలో ఏమాత్రం తగ్గకుండా ముందుకు దూసుకు పోతోంది. టిడిపి అధికార పార్టీపై వ్యతిరేకత తమకు కాక మరెవరికి లాభం అవుతుందనే ధీమాలో ఉంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు టిడిపికి అతి విశ్వాసాన్ని పెంచుతున్నా యనే అభిప్రాయాలు ఉన్నాయి. ఒకవైపు యువ గళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్రకు రాను రాను ఆదరణ పెరుగుతోంది. లోకేష్ కు పాదయాత్రలో మైలేజీ రావడం లేదని వైసిపి వారు చర్చించు కుంటున్నా లోన మాత్రం టిడిపికి పెరుగుతున్న ఆదరణపై అధికార పార్టీలో ఆందోళన ఉందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక టిడిపిలో ఇటీవల జరిగిన పరిణామాలు కొన్ని తెగింపులకు దారి తీసింది అని చర్చ సర్వత్రా నెలకొంది. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు యుద్ధభేరి కార్యక్రమం ద్వారా ప్రాజెక్టుల సందర్శనకోసం చేపట్టిన పర్యటన, ప్రాజెక్టు వద్ద పోలీసులు అడ్డుకున్న తీరు టిడిపి వర్గాలను ఆలోచనలో దింపాయి. ఇప్పటికైనా తెగించి బయటకు రాకపోతే ఇక లాభం లేదని నిర్ణయానికి టిడిపి నాయకులు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నికలకు కొన్ని నెలల సమయం ఉంది. జనం ఇంకా టిడిపి నేతలు ఎందుకు బయటకు రావడం లేదని ఆలోచిస్తున్నారు. బయటకు వస్తే కేసులు, దాడులతో భయపడుతున్నారు. ఇటీవల కాలంలో ఏకంగా చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన దాడులు టిడిపి వర్గాలను ఆలోచింపచేస్తున్నాయి. జిల్లాలో చంద్రబాబు ప్రవేశించగానే అడుగడుగునా ఆంక్షలతో పోలీసులు ఇబ్బంది పెట్టారు. పోల వరం ప్రాజెక్టు సందర్శనకు 14 మందికి మాత్రమే అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ టిడిపి ధర్నా నిర్వహించింది. టిడిపి వర్గాలు ఏమాత్రం తగ్గకుండా తిరగబడటం అక్కడ యుద్ధ వాతావర ణాన్ని తలపించింది. సోమవారం జరిగిన సంఘట నతో కొన్ని నియోజకవర్గాలలోని టిడిపి నేతలు ఇకలాభం లేదని తెగించి బయట పడకపోతే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండ బోదని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

జిల్లాలో క్లిష్టంగా మారిన పరిస్థితి : ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లాలో పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. వైసీపీ నాయకులు ప్రజలలో ఏమాత్రం పట్టు సడలకుండా జనం వద్దనే తిరుగుతున్నారు. ఎమ్మెల్యేలు నిరంతరం ప్రజలలోనే ఉంటూ వారికి అందిన పథకాలు జరిగిన మేలు గురించి ప్రస్తావిస్తూ ముందుకు సాగుతున్నారు. అక్కడక్కడ ప్రశ్నించే వారిపై చిరాకు పడటం, అయినా ప్రజలు ఎదురు తిరగడంతో వైసీపీ శ్రేణులు అంతర్మదనంలో పడ్డాయి. టిడిపి మాత్రం ఏ నియోజకవర్గంలో ఎవరు అభ్యర్థి అనే స్పష్టత రాకపోవడంతో పార్టీ శ్రేణులు సరిగా ముందుకు వెళ్లలేకపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికలను ఏమాత్రం ఎదుర్కోలేమనే నిర్ణయానికి టిడిపి నేతలు వచ్చినట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి.

సవాళ్లు ప్రతి సవాళ్లు : సోమవారం జిల్లాలో పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం సందర్శించి సెల్ఫీ దిగి చంద్రబాబు చేసిన సవాళ్లు టిడిపి శ్రేణులలో కొంత ధైర్యాన్ని నింపాయనే చెప్పవచ్చు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి జగన్ ముంపు ప్రాంతాల పర్యటన సందర్భంగా పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ కేంద్రం కరుణిస్తేనే పునరావాస ప్యాకేజీ ఇవ్వగలం అని చేతులెత్తేయడంతో టిడిపి తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉంది. చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణ, దీనిని తిప్పి కొట్టడానికి జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార, ప్రతిపక్షాల పర్యటనలు మామూలే. ఎవరికివారు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకోవడం మామూలే. ఒకరిపై ఒకరు దాడులకు పూనుకోవటం రాజకీయాల్లో చాలా ప్రభావాన్ని చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

పామాయిల్ తోటల పెంపకంలో రైతులు ఆసక్తి చూపాలి

కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే వి.ఆర్. ఎలీజా

విశాలాంధ్ర-లింగపాలెం: పామాయిల్ తోటలు పెంచటానికి ప్రభు త్వాలు ఇస్తున్న రాయితీ లను వినియో గించుకొని అత్యధిక ఉత్పత్తులు సాధించటంలో రైతులు ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టరు వె. ప్రసన్న



వెంకటేష్ పామాయిల్ రైతులను కోరారు. గురువారం ముడిచెర్లలో ఎమ్మెల్యే వి.ఆర్. ఎలీజాతో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రైతులకు పామాయిల్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టరు వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దేశంలోనే ఏలూరు జిల్లా పామాయిల్ పంట పండించటంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 7,100 హెక్టార్లలో పామా యిల్ పంట విస్తరించాలని లక్ష్యంగా తీసుకొని 7,265 హెక్టార్లకు పరిపాలనా ఆమోదం అందిందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 1054 హెక్టార్లలో ప్లాంటేషన్ చేపట్టినట్టు తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే వి.ఆర్. ఎలీజా మాట్లాడుతూ ఉద్యాన పంటలలో పామాయిల్ లాభదాయకమైన పంటన్నారు. అంతర్జాతీ యంగా తలెత్తే పరిణామాలవల్ల ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని అటువంటప్పుడు రైతులు నిరాశ చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డిడి రామ్మోహన్ రావు, గ్రామ సర్పంచ్ రావి రమాదేవి, ఎఎంసి చైర్మన్ జానకీరెడ్డి, మండలస్థాయి నాయకులు, అధికారులు, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

దేశంకోసం పునరంకితమవుదాం

విశాలాంధ్ర-లింగపాలెం: నాభూమి-నాదేశం(మేరీ మాటీ-మేరా దేశ్) కార్యక్రమంలో భాగంగా దేశంకోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొని దేశంకోసం పునరం కితమవుదామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం లింగపాలెం మండలం



ముడిచెర్ల గ్రామంలో సచివాలయ ఆవరణలో మనమట్టి-మనదేశం కార్యక్రమం కింద మట్టికి నమస్సులు-వీరులకు వందనం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే వి.ఆర్. ఎలీజా, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారు లతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది నాభూమి-నాదేశం పేరిట ఈ నెల 9వ తేదీ నుండి 20 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయితీలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లో చేపట్టినట్టు తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే వి.ఆర్. ఎలీజా మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో ఎందరో మహనీయుల త్యాగఫలాలను మనం అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరిలో దేశభక్తిని మరింత పెంపొందించేందుకు నామట్టి-నాదేశం కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ వైస్ చైర్మన్ బి. నవీన్ బాబు, యంపిడిఓ ఎస్. ఆశీర్వాదం, తహశీల్దార్ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్ రావి రమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్ : ముడిచెర్ల సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సందర్శించారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, రిజిష్టర్లను పరిశీలించారు. పలువురు సచివాలయ ఉద్యోగులు చేస్తున్న విధులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

మూడు వార్డులకు 8 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో ఉంగుటూరు, కాకర్లమూడి గ్రామపంచాయతీ వార్డు ఉప ఎన్నికలకు ఎనిమిది అభ్యర్థులు గురువారం నామినేషన్లు వేశారని ఇంచార్జ్ ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. ఉంగు టూరులో పదో వార్డు కు నలుగురు మహి ళలు నామినేషన్ దాఖలు చేశారు. కాకర్ల మూడిలో 1వ వార్డుకు ఇద్దరు, ఐదవ వార్డుకు ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. ఉంగు టూరులో ఎన్నికల అధికారి పి. సుబ్ర హ్మణ్యం, కార్యదర్శులు కె.వి గిరిధర్, నీలం ప్రసాద్ ఉన్నారు.

ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లచ్చన్నగుడిపూడి గ్రామం, డోర్ నెం.1-33, కాపు రస్తులు అంబటి సతీష్ కుమార్ గారి భార్య భావన సుచిత్ర గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా... కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, తోటపల్లి గ్రామ కాపు రస్తులు మండవ (లేటు) వెంకటరత్నం గారి కుమారుడు మండవ లీలా శివరామకృష్ణ ప్రసాద్ గారి నుండి ఈ దిగువ షెడ్యూలు దాఖలాస్థి విక్రయము పొందుటకు ఏర్పాటు చేసుకొని కొంత సొమ్ము బయానాగా చెల్లించి విక్రయ ఖరారు అగ్రిమెంట్‌ను పొందియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు, క్లయిములు, తనఖాలు, భాగలబ్ధ తగాయిదాలు, కోర్టు వ్యవహారములు మరి ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 10 రోజులలోగా తగిన ఆధారములతో లిఖితపూర్వకముగా ఈ దిగువ చిరునామాకు పంపగలరు. గడువు లోపు ఏ విధమైన అభ్యంతరములు రానియెడల షెడ్యూలు దాఖలాస్థిని నా క్లయింటు నిర్వివాద ఆస్తిగా భావించి రిజిస్ట్రేషన్ పొందగలరు. దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు. **షెడ్యూలు:** ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, నూజివీడు సబ్ డివిజన్ రిజిస్ట్రారు వారి యిలాకా, కలటూరు గ్రామ పంచాయతీ ఏరియా లో చేరిన కలటూరు గ్రామ రీసర్వే నెం.32-1బి రు దాఖలా యు.1-63ట్లు స్థిరాస్తి మెరక భూమికి **హద్దులు: తూర్పు:** వేమూరు రామారావు గారి భూమి కొంత, వేమూరు రామారావు గారు యితరులకు విక్రయించిన యింటి స్థలములు కొంత, **దక్షిణం:** చెరువు, **పడమర:** కొల్లిపర ఆంజనేయులు గారి భూమి కొంత, వలవాడి ఆనందరావు గారి భూమి కొంత, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు. యీ హద్దుల మధ్యస్తమయిన యు.1-63ట్లు లేక హె.0.660ర్లు స్థిరాస్తి మెరక భూమి.

కె.లెనిన్ రెడ్డి, అడ్వకేట్
డి.నెం.40-25-14, జాస్తివారి వీధి, పటమటలంక, విజయవాడ - 520010. సెల్: 8897055559

పామాయిల్ రైతులకు టన్నుకు రూ. 25 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-చింతలపూడి: పామాయిల్ రైతులకు టన్ను రూ.10వేలు వచ్చినా ఇబ్బంది లేదని వారికి అంతర్ పంటలు వేసుకునే అవకాశం ఉందని మాట్లాడిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా వ్యాఖ్యలు సరికాదని పామాయిల్ రైతు, సిపిఐ మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్ర రెడ్డి అన్నారు. గురువారం లింగపాలెం మండలం ముడిచెర్ల గ్రామంలో పామాయిల్ రైతుల సమావేశంలో ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడుతూ పామాయిల్ ధరకు సంబంధించి రైతులకు టన్నుకు పదివేలైనా సరిపోతుందని పామాయిల్ రైతులు అంతర్గత పంటలు కూడా వేసుకునే అవకాశం ఉందని మాట్లాడడాన్ని జంగా రామచంద్ర రెడ్డి తప్పుపట్టారు. పామాయిల్ రైతులు మొక్క వేసిన తర్వాత రెండు సంవత్సరాల వరకే అంతర్గతంగా పంట వేసుకునే వెసులుబాటు ఉందని తరువాత ఏ పని చేసుకునే అవకాశం లేదన్నారు. ఒకవేళ కోకో పంట వేసినా కోతుల బెడద వల్ల ఎవరు రైతులు కోకో వేయడానికి ముందుకు రావట్లేదన్నారు. ఎమ్మెల్యే అయి ఉండి పామాయిల్ రైతులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. తక్షణం పామాయిల్ రైతులకు టన్ను కి రూ.25వేలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సాగునీరు అందించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు రూరల్ మండలంలో అనేక గ్రామాలలో సాగునీరు లేక వేసిన వరి నాట్లు పాడైపోతున్నాయని జిల్లా యంత్రాంగం తక్షణం స్పందించి సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు రూరల్ మండల నాయకులు పొటేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ మండలంలో చాటపర్రు, జాలిపూడి, వెంకటాపురం, కాట్లంపూడి, మాదేపల్లి తదితర గ్రామాల్లో నాట్లు వేసిన వరి పొలాలకు సాగునీరు అందకపోవడం వల్ల నాట్లు ఎండిపోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాట్లు వేసిన వరి పొలాలకు ఎకరాకు పది నుండి రూ. 13 వేల వరకు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారని, నాట్లు ఎండిపోతే ఖర్చుపెట్టిన డబ్బులు నష్టపోవడమే కాకుండా తిరిగి నాట్లు వేయడానికి నారు అందుబాటులో ఉండదని వారు తెలిపారు. ఇంకా అనేక ఎకరాల్లో వరి నాట్లు చేయవలసి ఉందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వఅధికారులు స్పందించి వరి పంటకు ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఏలూరు కృష్ణాకాలువలోకి గోదావరి, కృష్ణ నీళ్లు వచ్చే విధంగా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రైతులకు సకాలంలో సాగు నీరు అందిస్తేనే వేసిన వరి నాట్లు నిలబడతాయని నాట్లు వేయలేని పొలాలలో కూడా వేయడానికి ఆస్కారం ఉంటదని వారు తెలిపారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-తణుకు : తణుకు నియోజకవర్గం లోని దంతుపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కీ.శే. నందమూరి తారక



రామారావు విగ్రహాన్ని తణుకు మాజీ శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ గురువారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విగ్రహాన్ని దంతుపల్లి గ్రామంలో ఆవిష్కరించు కోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆయన ఆశలకు అనుగు ణంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వారికి ఎన్నో పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు,అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాలా ఆదినారాయణ, అత్తిలి మండలం మాజీ జెడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్.సి జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-ఏలూరు: దళిత క్రైస్తవులకు ఎస్.సి హోదా కల్పించాలని కేంద్రప్రభుత్వంను డిమాండ్ చేస్తూ ఏలూరులో భారీసంఖ్యలో క్రైస్తవులు, ఫాదర్లు,సిస్టర్లు ప్రదర్శన చేశారు. స్థానిక అమలోద్భవి కథెడ్రల్ నుంచి టీటీడీ కళ్యాణ మండపం న్యూ బస్టాండ్ మీదుగా జడ్‌పి కార్యాలయం మీదుగా కలెక్టరేట్ కు చేరుకున్నారు. భారతదేశం

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. తరతరాలుగా వెనుక బడిన జాతులు వివక్షతకు గురి అవుతున్నారని, రాజ్యాంగపరమైన ఫలాలు పొందలేక పోతున్నారన్నారు. రాజ్యాగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిషప్ పొలిమేర మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు గత 73 ఏళ్ళ కిందట నుంచి రిజ్వేషన్లను కల్పించకపోవటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సీఎం పి.జాన్,ఎస్ డి రాజు, సెయింట్ జోసఫ్ డెంటల్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఈమ్యాన్యూల్ ఫాదర్ మైఖేల్, ఫాదర్ రాజు పాల్గొన్నారు.

ఉప ఎన్నిక ఏకగ్రీవానికి టిడిపి అడ్డు పుల్ల

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో కాకర్లమూడి, ఉంగుటూరు గ్రామాలలో జరుగుతున్న మూడు వార్డులకు ఏకగ్రీవానికి తెలుగుదేశం పార్టీ బ్రేక్ వేసింది.ఉంగుటూరు గ్రామపంచాయతీ పదో వార్డు ఉప ఎన్నిక ఏకగ్రీవం అవుతుందని అందరూ భావించారు. దీనికి టిడిపి నాయకులు కూడా ఏకగ్రీవం చేయడానికి ముందుకు వచ్చారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడు ఉప ఎన్నికలకు ఏకగ్రీవం ఇవ్వద్దని తెలుగుదేశం తరఫున అభ్యర్థులు పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఉంగుటూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వచ్చి టిడిపి నాయకులతో మాట్లాడారు. దాంతో ఉంగుటూరు 10వ వార్డు, కాకర్ల మూడి గ్రామంలో 1,5 వార్డులకు పోటీ పెట్టారు. అంతా ఏకగ్రీవం అనుకున్న దశలో టిడిపి రంగ ప్రవేశంతో పోటీ ఏర్పడింది.

CHANGE OF NAME

I, GOLUGURI SRI RAMA REDDY, S/o. SATYANARAYANA REDDY, Previously Called GOLUGURI SREERAMA REDDY (Old Name), Resident of D.No.26-8-28, Siridi Sai Apartment, Balusumudi, Bhimavaram-2, Bhimavaram Mandal, W.G.Dist, A.P My name from GOLUGURI SREERAMA REDDY (Old Name) to GOLUGURI SRI RAMA REDDY (New Name). Today onwards use my new name for all further transactions.

అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ఏలూరు: సంవత్సరానికి రెండుసార్లు పిల్లల చేత అల్బెండజోల్ మాత్రలు మింగించడం ద్వారా వారిలో రక్తహీనత, పోషకాహార లోపం తొల



గించవచ్చునని జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరులోని శ్రీసురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ ప్రసాద్, జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఆశ, డీఈవో శ్యామ్ సుందర్, ఎన్. సి. డి. ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మానస తో కలిసి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 536 మందికి నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎం. జె. వి. భాస్కరరావు, స్కూల్ హెడ్మాస్టర్ వి. ప్రవంతి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో అత్యాధునిక వైద్యం

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : భీమవరం హాస్పిటల్స్‌లో గురువారం గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో అత్యాధునిక ఎకోసైన్స్ ఫైబ్రోస్కాన్ (లివర్ స్కాన్)స్మార్ట్ సి -ప్లస్ టెక్నాలజీ, ఒలింపస్ 190 సిస్టం లను ప్రారంభించారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి అత్యాధునిక పరీక్ష పరికరాలను

వర్చువల్ కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక పరికరాల ద్వారా ముందస్తుగా రోగుల సమస్యలను సులభంగా తెలుసుకోవచ్చన్నారు. వైద్య చికిత్సలతో పాటు, రోగులు సమతుల్య ఆహారం, అవసరమైన శరీరక వ్యాయామం ద్వారా ఆరోగ్యం ను పరిరక్షించుకో వచ్చునన్నారు. భీమవరం హాస్పిటల్స్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వి. ఎస్. శ్రీనివాస్, చైర్మన్ డాక్టర్ జి. గోపాలరాజు, మేనేజింగ్ డైరెక్టర్ కేవీ కృష్ణంరాజులు మాట్లాడుతూ ఫైబ్రోస్కాన్ ద్వారా లివర్ (కాలేయం) ఆరోగ్య పరిస్థితిని తెలుసు కోవచ్చన్నారు. లివర్ పరిమాణం ఎలా ఉందో ఫ్యాటీ లివర్ ఏ దశలో ఉందో నిర్ధారణ చేయడంతో పాటు లివర్ కండిషన్ తెలుసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎముకల వైద్య నిపుణులు, న్యూరాలజిస్టు, గైనకాలజిస్టు, ఫిజియోథెరపిస్టులు, పలమనాలజిస్టులు, వివిధ వైద్య విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ బాధితులకు సహాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులలో సర్వం కోల్పోయి దుర్భరమైన పరిస్థితిని అనుభవిస్తున్న ప్రజలకు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ఎల్ ఎస్ ఎం సంఘాల అధ్యక్షులు ఎం. దేవ సహాయం ఆధ్వర్యంలో మణిపూర్ బాధితులకు 2 లక్షల రూపాయల విలువ గల నిత్యవసర వస్తువులు, 25 కేజీల



బియ్యం, కూరగాయలు, కిరాణా సరుకులను దేవ సహాయం బాధితులకు అందజేశారు. కుకి లు, మైతి ల తెగల మధ్య జరిగిన దాడులలో ప్రపంచ దేశానికే అవమానం జరిగే విధంగా మహిళలను అతి దారుణంగా చిత్రహింసలు చేసి పెద్ద,చిన్న, అని తేడా లేకుండా ప్రజా ప్రాణాలను బలి తీసుకున్న వారిపై కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: విద్యార్థులు నులి పురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మధు విద్యార్థులకు సూచించారు. నులి పురుగుల కార్యక్రమం గురువారం రేపల్లెవాడ గ్రామంలో ఉన్న మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఏఎన్ఎం సౌజన్య, నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త ఎస్ అరుణ, అంగన్వాడి కార్యకర్త శ్రీలత, స్కూల్ ప్రిన్సిపాల్ వి. ధనరాజు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర -కైకలూరు : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాజీ మంత్రులు 12మంది పై జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమకేసులు పెట్టడంపై కైకలూరులో పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి.జానీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బి.అర్.అంబేద్కర్ విగ్రహం వద్దనిరసన వ్యక్తం చేసారు. ఈ

కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు, మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి మాల్యాద్రి,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె.బాబు),రాష్ట్ర యాదవ సాధికారిక కార్యదర్శి తలారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన రోడ్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: శిథిలమైన రోడ్లను పునరుద్ధరించాలని కోరుతూ యువకులు చింతల పూడి నుంచి జంగారెడ్డిగూడెం వెళ్ళే రహదారి రాజు పోతేపల్లి అడ్డరోడ్డు వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. రోడ్డు పై వాహనాలు నిలచి పోయి జనజీవనం స్థంభించింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వారు

మాట్లాడుతూ రోడ్లపై గుంతలు వర్షం పడితే చెరువులను తలపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్లపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా శిథిలమైన రోడ్లను పునరుద్ధరించి ప్రమాదాలు నివారించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాగదేశి అరుణ్,రహీమ్, నిమ్మ రాంబాబు, సుధాకర్, కొరప్రోలు కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్లకు నామినేషన్లు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలోని మఠంగూడెం, పాచ్చానగరం, కొత్తపల్లి పంచాయతీలలో ఒక్కొక్క వార్డు మెంబరుకు జరిగే ఉప ఎన్నికలకు ఊహించని విధంగా పోటీగా నామినేషన్లు వేయటం రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమయ్యింది. మఠంగూడెంలో ఎనిమిదవ వార్డు మెంబరు సాయిల చిన మరియమ్మ, కొత్తపల్లిలో ఐదవ వార్డు మెంబరు పొనగంటి సత్యవతి, పాచ్చానగరంలో 10వ వార్డు మెంబరు కరికనేని శ్రీనివాస జగన్నాధం(బుజ్జయ)లు మృతి చెందటంతో ఈవార్డులకు ఉప ఎన్నికలు వచ్చాయి. వార్డు మెంబర్లేకావటంతో ఒక నామినేషనే పడి ఏకగ్రీవం అవుతుందని భావించారు. ఈ పంచాయతీలలో తమ పట్టు నిలుపుకోవాలని నామినేషన్ల చివరి రోజైన గురువారం టీడీపీ, జనసేన పార్టీల నాయకులు తమ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. వార్డు మెంబర్లుగా ఎన్నికై మృతి చెందిన ముగ్గురు వార్డు మెంబర్లు వైసీపీ బలపరిచిన వారే. ఇప్పుడు జరిగే ఎన్నికకు పోటీకి వచ్చి తమ బలాన్ని నిరూపించుకోవాలని టీడీపీ, జనసేన పార్టీ నాయకులు భావించి వారి అనుచరులను పోటీకి దింపుతున్నారు. నామినేషన్లు పరిశీలన శుక్రవారం, ఉపసంహరణ ఈనెల 14న, ఎన్నిక ఈనెల 19న జరుగుతుంది. ఉప సంహరణలోపు రాజకీయ పరిణామాలు ఎలా మారనున్నాయో అనే దానిపై ఉత్కంఠత నెలకొంది.

కోరు మాష్టారు స్మారక ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు గ్రామస్థులకు చిరపరిచయస్తులు కోరుమాష్టారుగా పిలువబడే కీ.శే. కఠారి కోరుకొండ నాగేశ్వర నరసింహమూర్తి మాష్టారు స్మారకంగా "కోరుమాష్టారు స్మారక ప్రతిభా పురస్కారం" పేరిట ఆయన కుమారులు కఠారి పుణ్యమూర్తి, కఠారి సుబ్రహ్మణ్యం భీమడోలు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు గత విద్యా సంవత్సరం పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విశేషప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గురువారం హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన కె.రితికకు రూ.5వేలు, షీల్డ్, ద్వితీయ స్థానం సాధించిన ఎల్. వినూత్నకు రూ.4వేలు, షీల్డు, తృతీయ స్థానం లభించిన వెజ్జు పవన్ కు రూ.3వేలు, షీల్డ్ లను పురస్కారదాతలు అందజేసారు. కోరుమాష్టారు సమకాలీకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సన్నిపల్లి వసంత రావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావులను నిర్వాహకులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కఠారి వీరవెంకట సత్యనారాయణ (బాబూరావు), పూజారి రాకేష్ (ఎన్నారై, పాఠశాల పూర్వ విద్యార్థి), పాఠశాల ఉపాధ్యాయులు అహ్మద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐశ్వర్య ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

అభినందన సభలో ఆదిత్య ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : చార్టర్డ్ అక్కౌంటెంట్ ఎంట్రన్స్ పరీక్షలో ప్రతిభ చాటిన ఐశ్వర్యను పలువురు అభినందించారు. పెదవెల్లమిల్లికి చెందిన రాయుడు ఐశ్వర్య సిఏ ఎంట్రన్స్ టెస్ట్‌లో అర్హత సాధించింది." గురువారం స్థానిక ఆదిత్య జూనియర్ కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిఏ ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి,ఏకాగ్రత, పట్టుదలతో విద్యపై దృష్టి సారిస్తే విజయం సాధ్యమవుతుంది అన్నారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ చార్టర్డ్ ఎకౌంట్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో రాయుడు ఐశ్వర్య అర్హత సాధించిందన్నారు. ఈ పరీక్షల్లో దేశ వ్యాప్తంగా లక్షా 3వేల 515 మంది పరీక్ష రాయగా అందులో 25వేల మంది మాత్రమే అర్హత సాధించారని తెలిపారు. అనంతరం పడాల గ్రామం లోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య తల్లిదండ్రులు రాయుడు పాలుకుమార్, మాలతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

విశాలాంధ్ర -కైకలూరు : ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రభుత్వ అధికారులు లక్ష్యాలను అధిగమించేందుకు ఒక చక్కటి కార్యాచరణతో ముందుకు వెళ్లి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు రైల్వేస్టేషన్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలోని వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల స్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా ఎమెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలనిని అన్నారు .ఈ సమావేశంలో పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం, ప్రాజెక్ట్ విభాగం,గృహనిర్మాణం,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రెవిన్యూ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అడివి వెంకట కృష్ణమోహన్, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, చందన ఉమామహేశ్వరరావు, పీఆర్ డీఈఈ సురేష్ బాబు,ప్రాజెక్ట్ డీఈఈ రవి కుమార్,హౌసింగ్ డీఈఈ రమణ మూర్తి, ఎంపీడీఓ లు రాంబాబు, రమణ,రమణ బాబు,తాహశీల్దార్ లు శ్రీనివాస్,వంశీ,రాజ్ కుమార్ లు,ఏపీఓ లు శరణ్, దేవానంద రాజు, ఆనంద్, ఏఈ లు పాషా, నాని,ఫణి,శేఖర్,శేషగిరి,ఆరై లు ప్రసాద్,పద్మరోజా తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర -కైకలూరు : విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా వారిలో ఎటువంటి అనారోగ్య కరమైన లోపాలు లేకుండా ఆరోగ్య వంతంగా ఉంచడం కోసం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ అందించటం ప్రభుత్వం పిల్లల పై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధలాగా అనిపిస్తుందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు మండలం ఆటపాకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ ను అందించు కార్యక్రమంలో పాల్గొని టాబ్లెట్స్ ను విద్యార్థులకు అందించి జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం త్రిబుల్ఐటి లో ప్రవేశమునకు ఎంపికైన శివాణి, శ్యామల, మహేష్ లకు పూల గుచ్ఛం అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, మండల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు దండే పుష్పలత, సర్పంచ్ దాసం మేరీ నవరత్న కుమారి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసీ పట్టపు బాలమ్మ, ముక్కెళ్ళ పెద్దిరాజులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, డాక్టర్స్ శంకర్, కిరణ్, ఏఎన్ఎమ్స్, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. ఝాన్సీ రాణి సూచించారు. గురువారం జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. మండలంలోని రెండు స్పందన ఫిర్యాదులు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని ఆమె అన్నారు. భూములు రీ సర్వే మొదటి విడత అయ్యిందని రెండవ విడత కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈమెతో పాటు తహసీల్దార్ జి. సుందర్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ సందీప్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక విద్యాబోధనకు నాంది పలికిన ఉల్లంపర్రు మాంటిస్సోరిస్

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 42 కంప్యూటర్లతో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, బుక్ మ్యాపింగ్ తో వీక్షించేలా డిజిటల్ ఏసి థియేటర్, మాంటిస్సోరి ప్రవేశపెట్టిన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ విధానములో ఏసీ యాక్టివిటీ రూమ్, చదువుపై శ్రద్ధ చూపని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ద్వారా స్ఫూర్తిని నింపేలా కౌన్సిలింగ్ రూమ్, స్నేహితులతో, తల్లిదండ్రులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకునేలా బర్త్‌డే సెలబ్రేషన్ హాల్ అత్యాధునిక పద్ధతితో నిర్మించి ఏర్పాటుచేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ మద్దాల వాసు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనర్గళంగా మాట్లాడేందుకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించే విధంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు చేసామని తెలిపారు.ప్రిన్సిపాల్ ఎస్.వసంత లక్ష్మి మాట్లాడుతూ ప్రతి తరగతి డిజిటల్ బుక్ మ్యాపింగ్ ద్వారా పాఠ్యాంశం దృశ్య రూపంలో విద్యార్థులు తిలకించడం వల్ల తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పే అంశం అత్యంత విప్లవం గా అర్థం అవుతుందన్నారు.మాజీ శాసనసభ్యులు, స్కూల్ అధ్యక్షులు డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ మాంటిస్సోరి ప్రవేశపెట్టిన యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు ప్లేవే మెథడ్ విధానంలో వారికి విద్యను బోధించడం అని దీని ద్వారా విద్యార్థులు సులభ పద్ధతిలో విద్యను నేర్చుకుంటారన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా, విద్యారంగంలో వస్తున్న మార్పులను గుర్తిస్తూ ఎంతో వ్యయంతో కుడినప్పటికి ఇంతటి సాహసాన్ని చేసి ఈ, సాహసంతో కూడిన కమ్యునికేషన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన మద్దాల రాంప్రసాద్ కి, మద్దాల వాసు కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

ఇంటింటి సర్వే నూరు శాతం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ ఓ కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు హాజర య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా కోసం చేపట్టిన ఇంటింటి సర్వే పురోగతిపై జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. ఓటర్ల తొలగింపు సంబంధించి ప్రొసీజర్ ప్రకారం జాగ్రత్తగా చేయాలన్నారు. పలు అంశాలపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈఆర్ ఓలు, ఏఈఆర్ ఓలకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఇంటింటి సర్వేని వేగవంతం చేస్తున్నామని వివరించారు. జిల్లాలో 5,60,111 కుటుంబాలు ఉన్నాయని, అందులో 2,60,919 కుటుంబాలను ఇంటింటికి బి.యల్.ఓలు వెళ్ళి వేరిఫికేషన్ చేయడం జరిగిందని తెలిపారు. 56,065 కుటుంబాల సర్వే వివరాలను బి యల్ ఓ లు యాప్ లో అప్‌లోడు చేయడం జరిగిందని తెలిపారు. 4,464 కొత్త ఓటర్లను గుర్తించి వారి వద్ద నుంచి ఫార్మ్ ను తీసుకున్నట్టు తెలిపారు.10 ఓట్లు ఉన్న 6,276 కుటుంబాల ను గుర్తించి వెరిఫికేషన్ చేసినట్టు తెలిపారు. 100 సంవత్సరాలు పై బడిన 105 మంది ఓటర్లు ను గుర్తించి వెరిఫికేషన్ చేసినట్టు తెలిపారు. .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇఆర్వోలుగా నియమితులైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డి ఎల్ డి ఓ కెసిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ బాధితులకు అండగా నిలవాలి

విశాలాంధ్ర -భీమవరం: మణిపూర్ మారణకాండలో బాధితులైన గిరిజన క్రైస్తవ కుకీలకు యావత్ ప్రపంచం అండగా నిలవాలని రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ కుమార్ అన్నారు. మణిపూర్ బాధితులకు సంఘీభావంగా మణిపూర్ లో పర్యటించిన రాజకుమార్ అధ్వర్యంలోని బృందం బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆయన భీమవరం మీడియాతో నెట్ ఫోన్ లో మాట్లాడుతూ మణిపూర్ ఘటనలు జరగడం దారుణమని ప్రతి ఒక్కరూ బాదితులకు అండగా నిలవాలన్నారు. మణిపూర్ లో భయానక పరిస్థితులు కనిపిస్తున్నాయని, చర్చిలు, గృహాలను తగులపెట్టారని, క్రైస్తవులను ఊచకోత కోశారని, రాష్ట్రంలో శాంతి భద్రతలను ప్రభుత్వం పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజవరంలో నా మట్టి - నా దేశం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన ప్రాణాలు త్యాగం ఫలితంగానే మనమంతా సంతోషంగా ఉండగలుగుతున్నామని జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మండలంలో రాజవరం గ్రామ సచివాలయం వద్ద అమరవీరులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని దాసరి శ్రీలక్ష్మి ప్రారంభించారు. నా మట్టి - నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అనే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చినతుక్కయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ నేల తల్లికి మట్టితో తయారుచేసిన ప్రమిదలను వెలిగించి , దేశ రక్షణ కోసం అమరవీరులు చేసిన త్యాగ ఫలాల, ఫలితంగా ప్రతి ఒక్కరూ దీపారాధన నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, వెలుగు సిసి శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఆర్ వీరలక్ష్మి, కె నాగలక్ష్మి, వై వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన మందుల పంపిణీ

విశాలాంధ్ర - వేలేరుపాడు : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కన్నయ్యగుట్ట పాఠశాల లోని విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు గురువారం మందు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు గణేష్, మాధురి మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడంతో పాటు శుభ్రత పాటించాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని దీంతో కడుపులోకి అనేక రకాల సూక్ష్మజీవులు వెళ్లకుండా ఆపగలుగు తామన్నారు. నులిపురు గులు ఉండటం వలన కడుపు నొప్పితో పాటు ఇతర రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ విధిగా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం నాగేశ్వరరావు, హెచ్ వి దుర్గమ్మ, ఎం ఎల్ ఏ పి యువరాణి, నర్స్ సీత, ఆశ వర్కర్లు కారం కుమారి, సింధూర తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికకు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మండలంలోని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికకు గురువారం నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ గ్రామ సర్పంచ్ యడ్లపల్లి దుర్గారావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ తరపున యడ్లపల్లి దుర్గారావు భార్య యడ్లపల్లి రాధికతో పాటు యడ్లపల్లి సత్యవతి నామినేషన్లు వేశారు. అభ్యర్థులు నామినేషన్ల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. సురేష్‌కి అందజేశారు. ఈనెల 11న స్క్రూట్నీ, 14న నామినేషన్ల ఉప సంహరణ, 19న ఎన్నికలు జరుగుతాయని రిటర్నింగ్ అధికారి సురేష్ తెలిపారు.

ఆరు నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర -జీలుగుమిల్లి: జీలుగుమిల్లి పంచాయతీలో ఆరో వార్డుకి ఆరు నామినేషన్ పత్రాలు వచ్చాయని ఎన్నికల అధికారి వి రామానుజన్ తెలిపారు. గురువారం జీలుగుమిల్లి పంచాయతీ కార్యాలయంలో ఆఖరి రోజు నామినేషన్ సేకరించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆరవ వార్డు వ్యక్తి మరణించడంతో ఎన్నిక అనివార్యమైందన్నారు. దరఖాస్తుల పరిశీలన శుక్రవారం నామినేషన్ ఉపసంహరణ 14వ తేదీ ఎన్నిక 19వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్స పోచమ్మ, వైస్ సర్పంచ్ బొంతు రవితేజ, వైసీపీ నాయకులు బూరుగు ప్రేమ్ కుమార్, కక్కిరాల రాము, చిట్టి బొమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామంలో గోద్రెజ్ వారి ఆధ్వర్యంలో గురువారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ను ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు పామాయిల్ మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి జయ లక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ మరడ మంగారావు, ఏలూరు జిల్లా వైసిపి పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షుడు పుప్పాల గోపి, ఉంగుటూరు మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు పుత్సకాయల విష్ణుమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రాజపూడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాత్ర-400 మిల్లి గ్రాములు వేస్తున్నట్టు రాజపూడి వైద్యురాలు కె. గౌతమి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మల్లిసాల ప్రాధమిక పాఠశాలలో ఎంపిపి అత్తు లూరి నాగబాబు ప్రారంభించారు. జగ్గంపేట గవర్నమెంట్ హైస్కూల్లో పంచాయతీ ఉప సర్పంచ్ బండారు రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి. శ్రీదేవి, మండల విద్యాశాఖాధికారి ఆర్. స్వామి, సిడిపిఓయం పూర్ణిమ, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు టివిఎస్ రంగారావు, అంగన్వాడి సూపర్ వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

12న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 12వతేదీన తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 8 గంటల నుండి రాత్రి 8గంటల వరకు 12 గంటల పాటు నిర్వహించబడే ధర్నాలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తాళ్లపూడిలో పత్రికా ప్రకటన విడుదల చేసారు. పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న 117జీ ఓ ను నిలుపుదల చేయాలన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరించాలని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలన్నారు. జూన్ లో పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలన్నారు.

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రమైన చాగల్లు ఎంపీపీ అశోక్ నగర్, పాఠశాల యందు యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు అయ్యిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసి సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఎంతోమంది సీనియర్ కార్యకర్తలు త్యాగాలు చేసి సంఘ అభ్యున్నతికి పాటు పడ్డారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బి. రవికుమార్, పిల్లి. శ్రీనివాసమూర్తి, జె .రాజశేఖర్, టి. నారాయణరావు, ఎస్. కె. కరీం, జి. శ్రీ హరి, పి. రవివర్మ పి. వి .నాగేశ్వరావు, ఎమ్. జి. ఎమ్. షరీఫ్, వై. నాగరాజు, ఎస్. రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ సాగుపై రైతులతో సమావేశం

విశాలాంధ్ర - గోపాలపురం : పొలంబడిలో భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక రైతులకు అతి ముఖ్యమైనదని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. మేలైన వ్యవసాయ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగుపై రైతులకు భీమోలు గ్రామంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఐదు గ్రూపులుగా విభజించి పొలంలో ఉన్న మిత్ర పురుగులు మరియు శత్రు పురుగులు ఎన్నెన్ని ఉన్నాయి అనే డేటాను సేకరించారు. దాని ప్రకారం రానున్న వారం రోజుల్లో సస్యరక్షణ కొరకు మందులు వాడాల్సి ఉందా ఎరువులు వేయాల్సి ఉందా నీటి యాజమాన్యం పాటించాలా అనే నిర్ణయాన్ని తీసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. అనంతరం ఏవో. రాజారావు మాట్లాడుతూ వరి ఊడ్చిన 45 రోజుల వరకు ఏ కారణం చేతనైనను ఆకులు మరియు పిలకలు కోల్పోయినప్పటికీ తొందరపడి రసాయన పురుగుమందులను వినియోగించ వలసిన పనిలేదని సాధారణంగా వరి పొలంలోని మిత్ర పురుగులు ఎప్పటి కప్పుడు పైరుకు హాని చేసే శత్రువులను తింటూ జీవిస్తాయి కాబట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిన పనిలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో అంకంపాలెం గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ న్యాయవాది తీట్ల శ్రీనివాస్, వారికి చెందిన మరో 24 కుటుంబాల వారు 80 మంది రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ బండారు సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోనికి చేరినవారికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ చట్టసభల్లో అత్యున్నత స్థానమైన స్పీకర్ స్థానాన్ని ప్రతిభా భారతి, బాలయోగిలకు కేటాయించి ఎస్సీలను ఉన్నత స్థానంలో కూర్చోబెట్టిన ఖ్యాతి ఒక్క తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకే చెందుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల,అంకంపాలెం గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాగింగ్ నిరోధంపై సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి దుగ్గిరాల లోని సెయింట్ జోసెఫ్ డెంటల్ మెడికల్ కాలేజీలో కాలేజీ యాజమాన్యానికి, ప్రొఫెసర్లకు, సిబ్బందికి ర్యాగింగ్ నిరోధముపై తీసుకోవలసిన చర్యలు పైన సెన్సిటైజేషన్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు ఎప్పటికప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తన మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలని జూనియర్ విద్యార్థులకు తోటి విద్యార్థుల నుండి ఏమైనా ఒత్తిడి ఉన్నదా తెలుసుకుంటూ ఉండాలన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండేలాగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబర్స్ కూనా కృష్ణారావు, డాక్టర్ సిహెచ్. వంశీకృష్ణ, ఎల్. వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం నూతన ధారావాహిక

విశాలాంధ్ర- రాజమండ్రి: ప్రముఖ ఛానల్ జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం పేరుతో ఆగస్ట్ 14 న నూతన ధారావాహిక ప్రసారం చేయనున్నట్టు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీ తెలుగులో సీరియల్ వస్తుందన్నారు.ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ 'నిండు నూరెళ్ల సావాసం'. కథ ఉంటుందన్నారు. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడని, కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్మి ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుందన్నారు.అమర్ జీవితంలోకి ఊహించని విధంగా ఆర్ జే భాగమతి (నిసర్గ గౌడ) వస్తుందని, తన పిల్లలను చూసుకోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ముతుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపించని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో అనేది కథలో తెలుస్తుందన్నారు. ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని నటి పల్లవి గౌడ చెప్పారు.

టొయోటా రూమియన్‌ను విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-భీమవరం : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీ కే ఎం) సరికొత్త టొయోటా రూమియాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఆకర్షణీయమైన ప్రీమియం కొత్త ఫ్యామిలీ కార్ అని, సాటిలేని స్థలం, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో గొప్పగా చెప్పుకునే కొత్త కాంపాక్ట్ ఎం పీ వీ గా నిలుస్తుందని టీ కే ఎం బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. ఇప్పటికే భారతీయ ఎమ్‌పివి విభాగంలో ముందంజలో ఉన్న ఈ సెవెన్ సీటర్ ఆవిష్కరణ మార్కెట్లో టయోటా ఉనికిని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నరు. బీ ఎం పీ వీ విభాగంలోకి టయోటా ప్రవేశాన్ని సూచిస్తూ, సౌలభ్యం, సౌకర్యం సరికొత్త టయోటా రూమియన్ ప్రతిష్టాత్మకమైన మరియు అనుకూలమైన ఎంపికను అందజేస్తుందన్నారు. ఇది అత్యుత్తమ పనితీరు, అద్భుతమైన ఇంధన సామర్థ్యంతో కూడిన కాంపాక్ట్ ఎం పీ వీ విభాగంలో వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను సముచితంగా తీరుస్తుందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్‌లో నియో డ్రైవ్ (ఐ ఎస్ జీ) టెక్నాలజీ ఈ- సీ ఎస్ జీ టెక్నాలజీతో కూడిన శక్తివంతమైన కే సిరీస్ 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ వుందని చెప్పారు.

త్యాగధనులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర- వీరవాసరం: దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి యువత నడుం కట్టాలని సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాస్ అన్నారు. "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాలలో భాగంగా " నా మట్టి .. నా దేశం నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం " కార్యక్రమాన్ని మండలంలోని బాలేపల్లి పంచాయతీ చెరువు వద్ద గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ చెరువు దగ్గర నిర్మించిన శిలాఫలకం వద్ద కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు ఉపాధ్యాయులచే నా దేశం పట్ల విధులు, భాద్యతలు కలిగి ఉంటానని పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పడవల నాని, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవుడి గుడికి తాళాలు?

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: కొయ్యలగూడెం గ్రామంలో తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి ఆలయానికి గురువారం గ్రామ పెద్దలు తాళాలు వేయడం జరిగింది. వెంకయ్య స్వామి ఆలయానికి చైర్మన్ గ గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడిని గ్రామ పెద్దలు ఎన్నుకున్నారు. గురువారం గ్రామ పెద్దలు ఆలయం వద్దకు వెళ్లేసరికి వెంకయ్య స్వామి ఆలయంలో గత 23 సంవత్సరాల నుండి మహిళలు మాత్రమే నిత్య సేవలు చేస్తున్నామని, పెద్దల కు సంబంధం లేదని, మహిళలు అనడంతో గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ మహిళలకు ఘర్షణ చోటు చేసుకుంది. వెంకయ్య స్వామి ఆలయానికి వచ్చే ఆదాయాన్ని తప్పుదొవ పట్టిస్తూ, ఆలయ ఆదాయాన్ని దోచుకుంటున్నారని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ దుర్భాషలాడుకొవడం తో చినుకు చినుకు గాలి వానలా మారింది. గ్రామ పెద్దలు ఆలయానికి తాళాలు వేశారు. పోలీసులు ఆలయం వద్ద జరిగే ఘర్షణలో రంగ ప్రవేశం చేయడంతో మహిళలు గ్రామ పెద్దలు పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. వెంకయ్య స్వామి ఆలయాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ వారు కలుపుకుంటే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామస్తులు, పేర్కొంటున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర - గోకవరం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ద్రామా పీడి పీ.అచ్యుతాంబ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఆజాదీగా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని మండలంలోని కామరాజుపేట, గంగంపాలెం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల్లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నా భూమి, నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, ఎంపీడీఓ కె.పద్మాజ్యోతి, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు, ఏపీఓ అప్పలరాజు, నాయకులు తోలేటి రాంప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.



జనం కోసం పవన్ - పవన్ కోసం మనం

విశాలాంధ్ర - కరప : కరప మండలం అరట్లకట్ట గ్రామంలో జనం కోసం పవన్ పవన్ కోసం మనం కార్యక్రమాన్ని గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు బత్తుల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి పిఏసి సభ్యులు పంతం నానాజి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ అరట్లకట్ట గ్రామంలో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని తెలిపారు. రెండు వర్గాల మధ్య ఉన్న విభేదాల కారణంగా గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందని ప్రజలు చెబుతున్నారని నానాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి గంగాధర్, భోగి రెడ్డి కొండబాబు, నాని బాబు, శ్రీను, యాళ్ల పండు, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర - శంఖవరం : భూగర్భ జలాలు క్షీణించడం వలన నీటి సరఫరా, ప్రజల ఆరోగ్యం పర్యావరణం తీవ్రమైన ప్రమాదంలో పడతాయని తక్కువ నీటి స్థాయిలు సహజ లేదా మానవ కాలుష్య కారకాల యొక్క అధిక సాంద్రతలకు దోహదం చేస్తాయని, నీటిని మరింత సమర్ధవంతంగా ఉపయోగించడం వలన మానవ ఆరోగ్యం మరియు పర్యావరణాన్ని రక్షించడం, సురక్షిత స్థాయిలో సరఫరాలను నిర్వహించడంలో సహాయపడుతుందని జల్ జీవన్ మిషన్ సిబ్బంది తెలిపారు. మండలంలోని వజ్రకూటం గ్రామంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయరాదని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్కూల్ విద్యార్థులకు చేతులు ఏ విధంగా కడుక్కోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కీర్తి వెంకట్రావు, వైకాపా నాయకులు, జలజీవన్ మిషన్ సిబ్బంది వై వెంకట్రావు, రాజ్ కుమార్, అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా నా భూమి నా దేశం వేడుకలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కరం, వీరులకు వందనం ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి, రాచపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శిలాఫలకాలు ఏర్పాటు, మాతృ దేశ మట్టికి కృతజ్ఞత తెలుపుట, వసుదకు వందనం, మొక్కలు నాటడం, జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచులు గోనగాల అప్పలరాజు, సారిపల్లి లోవలక్ష్మ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, ఎంపిటిసి మొల్లి వీరబాబు, హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ బర్ల లోవరాజు, శాలివాహన అభివృద్ధి కమిటీ మెంబర్ అనకాపల్లి నూకరాజు, వైసిపి గ్రామ కన్వీనర్ బర్ల నాగరాజు, బోడపాటి వీర నాగేశ్వరరావు, రాచపల్లి గ్రామ సచివాలయం కన్వీనర్లు వమ్మి రమణ, గోర్లు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి బంక శ్రీనివాసరావు, ఉపాధి హామీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

రజకుల కమ్యూనిటీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో నిర్మించిన రజకుల కమ్యూనిటీ భవనాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయలు సంఘ సభ్యులకు అందజేశారు.